


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 18 జులై 2025 - పేజీలు 8


# వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- గురజాల ఎమ్మెల్యే య, రపతినేని, మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు వెల్లడి
- దాచేపల్లిలో వైభవంగా కిసాన్ మేళా నిర్వహణ




**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి,పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్,కలెక్టర్ అరుణ్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ పనిముట్లను, ప్రదర్శనలో భాగంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నూతన ఆవిష్కరణలను, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మత్స్యశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (విద్య ద్వారా పంట సంరక్షణ) రైతు సాధికార సంస్థ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం(ఏపిసియన్ఎఫ్) ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది. పల్నాడు జిల్లా ట్రాక్టర్ డీలర్లు ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల ప్రదర్శనను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంకేతిక ప్రదర్శనలు, వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను సందర్శించటం జరిగింది. ప్రతి ఒక్క స్టాల్ ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు భారీగా తరలివచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి లో ఏ విధంగా అయితే కార్యక్రమం నిర్వహిస్తారో అదే స్థాయిలో మన గురజాల నియోజకవర్గంలో ఈ కిసాన్ మేళా ఏర్పాటు చేసాం అని అన్నారు. 2019 నుండి 2024 మధ్యకాలంలో వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని,మరల మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేస్తుందని యరపతినేని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో రైతులకు చివరి పంట వరకు నీటిని అందించే విధంగా ప్రతి కాలవను జెసిబి లతో వర్క్

మిగతా 3లో

## నేడు సీఎం ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీకి రాక

### గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో పాల్గొన నున్న సీఎం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం.నీరుకొండ గ్రామంలో ఎస్ ఆర్ ఎం యూనివర్శిటీ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆడిటోరియంలో ఈ నెల 18 వ తేదిన జరిగే గ్రీన్ హైడ్రోజన్ - 2025 సమ్మిట్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, సీటింగ్ , పీఏ సిస్టమ్ ఏర్పాట్లు , మీడియా గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించారు. యూనివర్శిటీ 3 వ అంతస్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించి సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం యూనివర్శిటీ

మిగతా 2లో

## ఎరువులు పురుగు మందులు, విత్తనాల షాపులో తనిఖీలు

### ఎరువులు, పురుగుమందుల అమ్మకాలు నిలిపివేత




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పట్టణం తెనాలి, ప్రతిపాడు మండలాల్లో గురువారం విజిలెన్స్ , ఇన్ఫోసిమెంట్ అధికారులు గురువారం పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ శాఖ డైరెక్టరు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీదారులు, టోకు వర్తకులు , రిటైల్ డీలర్ల దుకాణాలలో రెండు టీములుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 8 ఎరువుల దుకాణాలలో రూ.57.11 లక్షల విలువైన 318.67 టన్నుల ఎరువులను, 11 పురుగు మందుల దుకాణాలలో 19.83 లక్షల విలువ చేసి 6630 లీటర్ల పురుగు మందులు, 5 విత్తనాలు దుకాణాలలో 8.58 లక్షల

మిగతా 3లో

## 19న నందివెలుగు ఫ్లైఓవర్ పనులు పునఃప్రారంభం

- ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు ప్రణాళిక
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు- డెల్టా ప్రాంతానికి వారధిగా ఉన్న నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను ఈ నెల 19వ తేదీన ప్రారంభించినట్లు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలిసి నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 2014 -19 మధ్య రూ.27 కోట్లతో అప్పటి తెలుగుదేశం పార్టీ నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు తట్టమట్టి కూడా వేయకుండా గాలికి వదిలేసిందని

మిగతా 3లో

# 24 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) కింద 24 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం నరసరావుపేటలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంగా ఉపయోగపడుతుందని, ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని అన్నారు. ఈ చెక్కులు ఆరోగ్యం, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం లబ్ధిదారులకు సహాయం అందిస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయడంలో ఎమ్మెల్యే యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.



# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెంలో బుధవారం రాత్రి "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొని, స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన పింఛన్ పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి, స్థానికుల అభిప్రాయాలను తెలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను సత్వరమైన పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై దుర్గి మండల స్థాయి సమావేశం

**దుర్గి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "బాబు షూరిటీ మోసం - గ్యారంటీ కార్యక్రమం" దుర్గి మండల స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని మాచర్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ మోసమేనని, చంద్ర బాబు నాయుడు మాటలకే పరిమితమైన వ్యక్తి అని ప్రజలకు చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతి మండల స్థాయిలో విజయవంతం చేయాలని, ప్రజల్లో చంద్రబాబు హామీలపై వాస్తవాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో దుర్గి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వి.ఐ.టి - ఏపీ అమరావతిలో ఉచిత బీటెక్ సీటు సాధించిన మణికంఠకు ఘన సత్కారం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివి జిల్లా స్థాయిలో 971 మార్కులు సాధించిన ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఇందూరి మణికంఠ వి.ఐ.టి - ఏ పి అమరావతి క్యాంపస్ లో ఉచిత బీటెక్ సీటు సాధించడంపై కళాశాల యాజమాన్యం తరఫున గురువారం అతనికి ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు మణికంఠకు చిరు సత్కారం. అనంతరం మాట్లాడుతూ లక్ష్య సాధనలో నిరంతర కృషి, పట్టుదల, వినయం, విధేయతలతో తమ తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. మణికంఠను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా శ్రమించి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు తమ కళాశాల మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఈ విద్యార్థి బంగారు భవిష్యత్తు కోసం మార్గదర్శకులుగా నిలిచిన లెక్చరర్లు హరిత, వాహిని, రామకృష్ణ, చిరంజీవి, హనుమానాయక్ వారి సేవలను ప్రత్యకం అభినందించారు.

# పణిదం పిఎసిఎస్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం

## ▸ చైర్మన్ యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (ఎంపీ)

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పణిదం గ్రామంలోని పణిదం పిఎసిఎస్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని నూతనంగా ఈ సొసైటీ కి అధ్యక్ష పదవి చేపట్టిన యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (ఎంపీ) అన్నారు. స్థానిక సహకార సంఘం భవనంలో త్రీసభ్య కమిటీ ప్రమాణస్వీకారం గురువారం నిర్వహించారు. అధ్యక్షులుగా యర్రగుంట్ల వెంకటేశ్వర్లు (ఎంపీ),సభ్యులుగా కొర్నే శ్రీనివాసరావు,గంగవరపు నవీన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర్లు (ఎంపీ)మాట్లాడుతూ రైతులకు ఆమోద యోగ్యమైన విధి విధానాలను సంఘం ద్వారా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని వారికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, రుణాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తమ నియామకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గ్రామ టీడీపీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎం. వి.నరసయ్య, అమరావతి చీఫ్ మేనేజర్ ఆర్. సుధీర్, జిడిసిసి పెదకూరపాడు బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాసరావు,పిఏసీఎస్ ఉద్యోగుల పల్నాడు జిల్లా అధ్యక్షులు,పణిదం సీఈవో ఆరాధ్యుల శ్రీనివాసరావు,కంప్యూటర్ ఆపరేటర్ ఆవుల తిరుమల, క్లర్క్ సంఘం మల్లేశ్వరరావు, నాయకులు రావూరి నాగేశ్వరరావు, యంపరాల హరిబాబు,నిమ్మగడ్డ కృష్ణ, నిమ్మగడ్డ రత్తయ్య,నిమ్మగడ్డ లక్ష్మీనారాయణ, కొర్నే సింహాద్రి,కంబాల హరీష్, ఆరుద్ర జగన్నాధం, కొర్నే వెంకటేష్,చింతా అశోక్, సంఘం ప్రసాద్, మదమంచి గోపి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నచిన్న ఆర్థికవేత్తలుగా ఎదగాలి

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** మహిళలు చిన్న చిన్న ఆర్థిక వేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసే దిశలో భాగంగా మంచి. క లపూడి గ్రామంలో గత నెలలో ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొందిన మహిళలకు గురువారం ప్రశంసా పత్రాలను అందజేశారు. దుగ్గిరాల మండల సమైక్య ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ పొందిన మహిళలకు ప్రశంసా పత్రాలను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఏ. టీవీ విజయలక్ష్మి, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సందీప్, ఎంపీపీ షేక్. జబీన్ ,శ్రీ అనిత, యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ ,వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , గూడూరు వెంకటరావు ,పెదపాలెం సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, వై. శ్రీలక్ష్మి, ఏపిఎం , గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీరాంపురం తండాలో ఇంటింటికి టిడిపి

## - కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి మండల టిడిపి నాయకులు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా నందు సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని గురువారం వెల్దుర్తి మండల టిడిపి నాయకులు విజయవంతంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో తీసుకొచ్చిన మార్పులు, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి తీసుకున్న చర్యలపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, టిడిపి నాయకులు ఉప్పుతోళ్ల రామకృష్ణ, దేశవత్ మల్లయ్య నాయక్, పులుసు శివారెడ్డి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులలో కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకం పెరిగినట్లుగా స్పష్టమైంది. కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవడం ద్వారా పాలనకు ప్రజల మద్దతును బలపర్చే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యకు మంచి స్పందన లభిస్తోంది.

# ఈనెల 21వ తేదీన డిగ్రీ కళాశాలల బంద్

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఈనెల 21వ తేదీన డిగ్రీ కళాశాల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీపీ డీసీఎంఏ పిలుపుమేరకు డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లుగా ప్రవేట్ కళాశాల యాజమాన్యం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, నాగార్జున యూనివర్సిటీ యాజమాన్యం సంఘ గౌరవాధ్యక్షులు వివి ప్రసాద్ గురువారం తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ప్రొఫెసర్ వెంకయ్య కమిటీ సిఫార్సులు మేరకు 2 మేజర్ అమలు చేయాలని, కొత్త కోర్సులకు అనుమతి మంజూరు, అలాగే ప్రస్తుత కోర్సుల మార్పునకు అనుమతి, డిగ్రీ కోర్సులు గాను వ్యయ పరమైన, న్యాయమైన, పారదర్శకమైన ప్రాథమిక ఫీజును నిర్ణయించాలని డిమాండ్స్ తో డిగ్రీ కళాశాల బందు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమస్యలపై విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో ఐదు నెలలుగా అనేక పర్యాయములు విన్నపాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేకపోవడం వలన బందుకు పోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అప్పటికి సమస్యల పరిష్కారం కాకుంటే నిరవధక సమ్మెలోకి వెళ్లాలని భావిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.



# ఉపకార వేతనాలతో పేద విద్యార్థులకు ఊతం

- నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరావు
- ఏరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకారవేతనాల పంపిణీ
- 1525 మంది విద్యార్థులకు
- 50లక్షలు ఉపకార వేతనాల పంపిణీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. అక్షర సత్యం వంటి ఈ మాటలకు అసలు సిసలు నిర్వచనం ఏరువ సాయిరాం అని కితాబిచ్చారు. ఏటా వందలాది మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ తన దాతృత్వాన్ని గొప్పగా చాటుకుంటున్న సాయిరామ్ పేరు సాయంరామ్‌గా సార్థకమవుతుందని ఎంపీ కొనియాడారు. పెద పలకలూరులోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ గ్రౌండ్స్‌లో ఏరువ కోటిరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏటా జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 50 విద్యా సంస్థల నుంచి హాజరైన అన్ని తరగతులకు చెందిన 1525 మంది విద్యార్థులకు 50 లక్షల రూపాయల మేర ఉపకార వేతనాలు అందజేయడం జరిగింది. వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అందుకు సంబంధించిన చెక్కులను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ, స్కాలర్‌షిప్ ద్వారా చదువుకుని ప్రస్తుతం విదేశాల్లో స్థిరపడిన ఏరువ సాయిరామ్ తన గతాన్ని మర్చిపోకుండా ఎందరికో స్కాలర్‌షిప్స్ అందిస్తూ "గివింగ్ బ్యాక్ టు సొసైటీ" అన్న సిద్ధాంతానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన తండ్రి ఏరువ కోటిరెడ్డి పేరిట ఏటా లక్షలాది రూపాయలను విద్యార్థులకు ఉపకార వేతనాలుగా అందిస్తున్న ఆయన ఔదార్యాన్ని కొనియాడారు. తద్వారా ఏరువ కోటిరెడ్డి భౌతికంగా జీవించి లేకున్నా... సాయిరామ్ చేస్తున్న కార్యక్రమాల ద్వారా ఆయన ఎప్పటికీ సజీవంగానే ఉంటారని పేర్కొన్నారు. ప్రతిభ ఉండి పేదరికం కారణంగా ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులకు యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అద్భుతమన్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంపీ లావు కృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు.పోలూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఉపకార వేతనాలతో నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఊతంగా నిలుస్తున్న యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సేవలు నిరుపమానమని ప్రశంసించారు. ఏరువ సాయిరామ్ కూడా తన తండ్రికి తగినట్లే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని కొనియాడారు. ట్రస్ట్ స్థాపించడమే కాకుండా తన సొంత ఊరైన పెద పలకలూరులో జడ్పీ హైస్కూలుకు సొంత స్థలాన్ని ఇచ్చి అందులో సొంతంగా భవనాన్ని సైతం నిర్మించి ఇచ్చిన విద్యాదాతగా సాయిరామ్‌ను ఆయన అభివర్ణించారు. ఏరువ సాయిరామ్ మాట్లాడుతూ, తాను చిన్నతనంలో చదువుకునేందుకు పడిన కష్టం మరే ఇతర విద్యార్థులు పడకూడదన్న సంకల్పంతోనే తన తండ్రి పేరిట ఏరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్థాపించడం జరిగిందని వివరించారు. తద్వారా తాను విదేశాల్లో సంపాదించిన ఆదాయంలో సింహభాగం పేద విద్యార్థుల ఉన్నతికి ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. చదువుకు పేదరికం ఆటంకం కారాదన్న ఏకైక లక్ష్యంతో ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందనీ.. భవిష్యత్తులో దీన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతామనీ.. ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఏరువ జగదీశ్వరి, ఏరువ శ్రీవేణి, ఏరువ రమణి, ఏరువ అభిరాం, పాల సత్య కళ్యాణి, కావ్య, శ్వేత, శ్రీనివాసరెడ్డి, అభినందన్ రెడ్డి, శ్రీలలిత, మల్లీశ్వరి, మసూద ఫేం భాను, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, సోమసాని ఝాన్సీ, మెట్టు అంజిరెడ్డి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, నూనె వెంకట కోటిరెడ్డి, నూనె గంగాధర్ రెడ్డి, శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ శనగల సాంబిరెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీకి రూ.58.27 లక్షల ప్రాజెక్ట్ మంజూరు




**చేబ్రోలు, మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్. చరణ్ రాజకు న్యూఢిల్లీలో గల ఏఎన్‌ఆర్‌ఎఫ్ పీఎంఈసీఆర్‌జీ (అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ – ప్రైమ్ మినిస్టర్స్ ఎర్లీ కెరియర్ రీసెర్చ్ గ్రాంట్) నుంచి రూ.58. 27 లక్షల విలువ గల ప్రాజెక్టు మంజూరైందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " స్టడీ ఆఫ్ యాంటీ – లీష్మానియల్ యాక్టివిటీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ సీడ్స్ ఆఫ్ కారికా పపాయా అగెన్స్ట్ లీష్మానియా డోనోవాని" అనే అంశంపై పరిశోధనకు గాను రాబోయే 3 సంవత్సరాలకు ప్రాజెక్ట్ గ్రాంటు మంజూరైందన్నారు. ఏఎన్‌ఆర్‌ఎఫ్ – పీఎంఈసీఆర్‌జీ ప్రాజెక్ట్ గ్రాంట్ సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్. చరణ్ రాజను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

## ఒక్క ఫోన్ కాల్ తో నీళ్లొచ్చాయి

### ఎమ్మెల్యే నసీర్ కు ధన్యవాదాలు తెలిపిన మహిళలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** "నమస్తే సార్.. మేము నగరంలోని ప్రగతి నగర్ నుంచి సార్.. ఈ రోజు మాకు నీళు రాలేదయ్యా.. బాగా ఇబ్బందిగా ఉంది".. అంటూ గురువారం ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్ కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ వచ్చిన పది నిమిషాల్లో తన సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రగతినగర్ ప్రాంతానికి వెళ్లారు. తనకు కాల్ చేసిన మహిళలతో మాట్లాడారు. అసలు మంచి నీళ్లు ఎందుకు రావడం లేదనే అంశంపై వివరాలు తీసుకున్నారు. సంబంధిత అధికారులకు వెంటనే పిలిపించాలని ఆదేశాలిచ్చారు. మంచినీటి సరఫరాలో గల అంతరాయం ఏమిటి ? ఎక్కడ సమస్య వచ్చింది ? అని ఆరా తీస్తూనే..తక్షణ చర్యగా మంచినీటి ట్యాంకర్లు తెప్పించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నసీర్ ఆ ప్రాంతంలో అడుగుపెట్టిన 30 నిమిషాల్లోనే ట్యాంకర్లు రావడం ప్రారంభమయ్యాయి. మంచినీళ్లు లేవంటూ గొంతెండిన మహిళల కళ్లలో ఆనందాలు కనిపించాయి. ఇదిగో అక్కా.. ట్యాంకర్ వచ్చింది.. రండి నీళ్లు పట్టుకుందాం.. అంటూ పరుగు పరుగున మహిళలు కదిలివచ్చారు. ట్యాంకర్ల ద్వారా నీళ్లు పట్టుకుని అయ్యా.. నసీర్ బాబు .. ఒక్క ఫోన్ చేసిన వెంటనే నీళ్లు తెప్పించారు.. ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇలా ప్రగతినగర్ లో 16 లైన్లకు మంచినీటి ట్యాంకర్లను తెప్పించారు. ఆ ప్రాంతంలో అందరికీ మంచినీటి సరఫరా జరిగే వరకు ఎమ్మెల్యే నసీర్ అక్కడే ఉండి పర్యవేక్షించారు. ఇదే సమయంలో సంబంధిత అధికారులను పిలిపించి.. ఈ ప్రాంతానికి మంచినీటి సరఫరాలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకూడదని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు తాను ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటానని, ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు కనీస వసతులు కల్పించేందుకు స్థానిక పార్టీ నాయకులు చొరవ చూపాలన్నారు. ఇక్కడ సమస్యలు ఏమైనా ఉంటే ముందుగానే పార్టీ కేడర్ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఎల్లావుల అశోక్, మీరావాలి, బట్ట రాజా, ఐలా శ్రీనివాసరావు, మాదాసు శేఖర్, కొండలు, కొలగాని సుబ్బారావు, పసుపులేటి సైదా, షేక్ ఖలీల్, లింగారావు, దొంతుపోయిన పవన్, కొలగాని శివరామకృష్ణ, మల్లాది కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజి తరువాయి

చేయిపిచ్చి రైతులకు నీళ్లను అందజేస్తున్నామని రైతు క్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో ఏ రైతుకు ఏ ఆపద వచ్చినా నేను ముందు ఉంటానని మనది రైతుల ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో రైతులను పట్టించుకోకుండా వచ్చిన పనిముట్లను సైతం అమ్ముకున్న ఘనత వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి , వ్యవసాయ రంగానికి కేటాయించిన డబ్బులను తన సొంత నిధులకు వాడుకున్న రైతుల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని హెచ్చరించారు. గురజాల నియోజకవర్గం లో అత్యధిక వర్షాలతో పంట నష్టపోయి రైతులు అల్లాడిపోతుంటే కాసు మహేష్ రెడ్డి కనీస రైతులను పరామర్శించేకుండా రైతుల ముఖాలు కూడా చూడలేదని విమర్శించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత కాసు మహేష్ రెడ్డికి లేదని హెచ్చరించారు.ఇలాంటి కిసాన్ మేళా కార్యక్రమాలు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో చేసే విధంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి చేయాలని యరపతినేని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం చేసుకునే రైతులకి పగటిపూట తొమ్మిది గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అదేవిధంగా 65 వేల మంది వ్యవసాయదారులకి ఇప్పటికే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు.పొగాకు రైతుల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా పొగాకు కేంద్రాలను పెట్టామని చివరి ఆకు వరకు పొగాకును కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి రవి కుమార్ తెలిపారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో రైతులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని వాతావరణ పరిస్థితులు అనుకూలించక, పంటలకు నీరు సరిగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని,ఇక్కడ ప్రధానంగా ఉత్పత్తి పెంచడం, పెట్టుబడి తగ్గించడం రైతులు తెలుసుకోవాలని చేయడమే కిసాన్ మేళ యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన స్టాల్స్ అన్ని మరో మూడు నాలుగు రోజులు ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు.ప్రతి ఒక్క రైతు స్టాల్స్ ని సందర్శించి పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ ఉండేలా అధునాతన టెక్నాలజీ తో వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులను తెలుసుకోవాలని రైతులను కోరారు. టిటిడి పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం లో ఎక్కువగా కమర్షియల్ పంటలు వేస్తూ ఉంటారని,కానీ పంట మార్పిడి జరిగితే రైతులు వృద్ధి లోకి వస్తారని తెలిపారు.ఒక సంవత్సరం పత్తి పంట బాగా పండి గిట్టుబాటు ధర లభించి రైతులు లాభపడితే, మరొక సంవత్సరం మరల పత్తి పంట వేసి నష్టాల్లో కూరుకుపోతున్నారని అలా కాకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు ప్రాంతాల వారీగా రైతులలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మురళి , డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ ఏ యన్ జి ఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డా. జి శివన్నారాయణ , డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఏ యన్ జి ఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డా. పి.వి సత్యనారాయణ , పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యమ్. జగ్గారావు , సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ డైరెక్టర్ పులుకూరి కాంతారావు , బెల్లంకొండ బద్రి, అక్కినపల్లి బాలయ్య, తంగెళ్ళ శ్రీనివాసరావు, పగడాల భాస్కరరావు, గోళ్ల నారాయణ, నర్రా పుల్లయ్య , నెల్లూరి రామకోటయ్య , వేముల వినోద్ రెడ్డి , డాక్టర్ కర్నాటి వరలక్ష్మి , వేముల తిరుమల కుమార్, మామిడి చంద్రశేఖర్ రావు , కోట సాయి, తోట వెంకటేశ్వర్లు, కూరాకుల నాగేశ్వరరావు, చిలుముల దుర్గారావు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనటం జరిగింది.

## ఎరువులు పురుగు మందులు, విత్తనాల షాపులో తనిఖీలు

మొదటిపేజి తరువాయి

విలువైన 1278 మెట్రిక్ టన్నుల విత్తనాల అమ్మకాలను సరైన పత్రములు చూపని కారణంగా నిలిపివేశారు. ఈ తనిఖీలలో గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు, శ్రీ పి. మురళికృష్ణ, ఎడిఎ, వ్యవసాయాధికారి పశ్చిమ గోదావరి జిల్లా, ఎమ్.సునీల్, ఎడిఎ, గన్నవరం, క్రిష్ణా జిల్లా, కె. వెంకటేశ్వర్లు సి. హెచ్. రవిబాబు ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్, విజిలెన్స్, ఎన్ఫోర్సుమెంట్ శాఖ విజయవాడ, ఒంగోలు సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి చెందిన, బి.కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి, గుంటూరు రూరల్ మండల అధికారి పాల్గొన్నారు

## 19న నందివెలుగు ఫ్లైఓవర్ పనులు పునఃప్రారంభం

మొదటిపేజి తరువాయి

విమర్శించారు. నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం తాము అనేక పోరాటాలు చేసినప్పటికీ అప్పటి వైసీపీ ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక నాయకుల సహకారంతో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు సాధించుకోగలిగామని వెల్లడించారు. నిర్మాణ పనులు ప్రారంభించి. ఆరు నెలల కాలంలోనే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నా సహకరించిన పాత గుంటూరు వాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# పేదలను దత్తత తీసుకోండి

**– సంపన్నులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పిలుపు**







**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో జరిగిన P4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్ పార్టనర్‌షిప్) – జీరో పావర్టీ కార్యక్రమంపై నిర్వహించిన సమావేశం పట్టణంలోని పేద ప్రజల జీవనోపాధి మెరుగుపరచడానికి కీలకమైన చర్చలకు వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రీజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఆర్డీఓ) సహా ఇతర అధికారులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పేద ప్రజల ఆర్థిక ఉన్నతికి మార్గదర్శకులు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే విధంగా, పట్టణానికి చెందిన మహిళలు ఇళ్ల స్థలాల కోసం అర్జీలు సమర్పించడంతో కార్యక్రమం కోలాహలంగా మారింది. జీరో పావర్టీ లక్ష్యం P4 పథకం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆవిష్కరించిన ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం, దీని ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన. ఈ కార్యక్రమం ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు మరియు స్థానిక ప్రజల సమన్వయంతో పనిచేస్తుంది. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన, గృహ సౌకర్యాలు, విద్య, ఉపాధి అవకాశాలు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుంది.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు P4 పథకం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాకుండా, సామాజిక ఉద్యమంగా రూపొందాలని అభిప్రాయపడ్డారు. "P4 పథకం ద్వారా నరసరావుపేట నియోజకవర్గంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా మనం కలిసి పనిచేయాలి. ఈ కార్యక్రమంలో భాగంగా పేద కుటుంబాలను దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సమాజంలోని స్థితిమంతులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలి," అని డాక్టర్ చదలవాడ అన్నారు. సమావేశంలో P4 పథకం యొక్క ప్రస్తుత పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది. పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో ఈ పథకం అమలు కోసం స్థానిక అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధుల సమన్వయం అవసరమని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా, ఆర్డీవో కూడా పథకం అమలులో అధికారుల పాత్రను వివరిస్తూ, పేద కుటుంబాల గుర్తింపు, వారి అవసరాల మదింపు, మరియు సహాయం అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2025 జూలై 11న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన P4 సమీక్ష సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నరసరావుపేటలో ఈ సమావేశం ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

**మహిళల నుండి ఇళ్ల స్థలాల కోసం అర్జీలు :**

సమావేశంలో ఒక ముఖ్యమైన అంశంగా, నరసరావుపేట పట్టణానికి చెందిన పలువురు మహిళలు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. ఈ మహిళలు తమ అర్జీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మరియు ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా, మహిళలు తమ గృహ సమస్యలను వివరిస్తూ, సొంత ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ దృశ్యం కార్యక్రమాన్ని కోలాహలంగా మార్చింది, ఎందుకంటే మహిళలు తమ హక్కుల కోసం బలంగా నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మీ అర్జీలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తాం. పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం P4 పథకం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## శివాలయం ఈవోగా గోపి బాధ్యతల స్వీకరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా ఈనెల 13వ తేదీన నామని గోపి బాధ్యతలు చేపట్టారు. ఆయన తుళ్లూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారిగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. కొమ్మూరు గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న జేవీ నారాయణ ఇక్కడ అడిషనల్ కార్యనిర్వాహణాధికారిగా సుమారు 8 సంవత్సరాలు పనిచేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈవో గోపి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ సహకారంతో ట్రస్ట్ బోర్డు, భక్తులు, ప్రజల, సూచనలు సలహాలతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## కిసాన్ డ్రోన్ వల్ల తక్కువ సమయంలో రైతాంగం ఎక్కువ లాభాన్ని పొందవచ్చు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో రాయితీపై రైతుకు డ్రోన్ ను గురువారం పంపిణీ చేశారు .గ్రామానికి చెందిన ఎస్ కె ఎస్ గ్రూప్ షేక్ అబ్దుల్ ఆసిఫ్ కు 80% రాయితీపై. ఎంపీపీ షేక్ జబీన్ ,గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం ,ఎం. ఏఓ ఆర్. విజయబాబు లు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ కిసాన్ డ్రోన్ వలన రైతాంగమునకు తక్కువ సమయంలో ఎక్కువ లాభం పొందవచ్చు అన్నారు .ఇంటర్ చదివి సొంత భూమి కలిగి ఉంటే ప్రభుత్వం రాయితీపై డ్రోన్ అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాల్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎం ఏ ఓ ఆర్ .విజయబాబు మాట్లాడుతూ చిలువూరులో ఎస్ కే ఎస్ గ్రూప్ కు రాయితీ డ్రోన్ అందించామన్నారు .డ్రోన్ ఖరీదు 9,80,000 గాను రాయితీపై 1,90,000కి డ్రోన్ అందించడం జరిగిందన్నారు .నిరుద్యోగులకు ఉపాధిగా ఉంటుందని ,తక్కువ సమయంలో ఎక్కువ పనిని చేసుకోవచ్చని అన్నారు .తక్కువ సమయంలో. మందును పిచికారి చేసి పర్యావరణానికి దోహదపడుతుందన్నారు .మండలంలో ఇప్పటికే మూడు మంజూరు కాగా రెండు డ్రోన్లను అందించడం జరిగిందని ,ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం పంచాయతీ కార్యదర్శి శరత్ ,ఎండి జలాలుద్దీన్ ,చిలువూరు ఏసు పాదం , అబ్దులుద్దీన్, పి. సత్యనారాయణ ,,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం

**– గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన షేక్ నసీమాకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 3 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరైంది. బాధితురాలి భర్తకు గురువారం టీడీపీ నాయకులు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం సంరక్షణకు పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. నియోజకవర్గంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఎంతో మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించడం జరిగిందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ సీఎం సహాయనిధి ద్వారా ఆసరాగా నిలుస్తున్నారని చెప్పారు. ఎల్‌వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం మైనార్టీ నాయకులు షేక్ నాగుల్ మీరా, సయ్యద్ ఖలీల్, షేక్ హుస్సేన్, షేక్ హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమనికి అందరూ ఆహ్వానితులే


**– ఎం ఏ ఎం గ్రూప్ ఆఫ్ కళాశాలల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

'మానవత' సంస్థ ఆవిర్భావ కార్యక్రమం ఎం ఏ ఎం గ్రూప్ ఆఫ్ కళాశాలలలో 19 వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభం కానుంది అని కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిలుగా నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు విశిష్ట అతిథులుగా యన్. రామచంద్రారెడ్డి మానవత ఫౌండర్ మరియు సెంట్రల్ కమిటీ చైర్మన్ , డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ప్రముఖ సైకాలజిస్ట్ ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలియచేసారు. ఈ సందర్భంగా మేదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం, మానవత్వం, సామాజిక న్యాయం, మరియు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయడం అని,ఈ సంస్థ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక సంక్షేమం వంటి రంగాలలో ప్రజలకు సహాయం చేస్తుంది అని తెలియజేశారు. ఈ సంస్థకు డైరెక్టర్ల కమిటీ సభ్యులుగా ఎం.ఆర్. శేషగిరి రావు,డా. నెల్లూరి రమేష్,కనుమూరి రాజ్యలక్ష్మి,సిహెచ్ విష్ణు ప్రియ,ఏనుగంటి కృష్ణారావు, పాశం నాగేశ్వరావు ,గోదా రమేష్ కుమార్ , డాక్టర్ సాదినాని రామారావు మరియు కార్యవర్గ సభ్యులుగా మాకినేని హరిబాబు,కదం నాగజ్యోతి,డా. బండ్ల రాంచంద్,దొండేటి చంద్రారెడ్డి,తనిమిద్ది అంజి రెడ్డి,స్వర్ణ నాగరాజు,కోయ రామారావు గుంటు ప్రశాంత్ చేగు వెంకటేశ్వరరావు వ్యవహరిస్తున్నారు అని తెలిపారు కావున ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థలు నరసరావుపేట పురప్రజలు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని ఘనవిజయం చేయాలని కోరారు.

## బ్లాజం స్టోర్ షోరూమ్ ప్రారంభం




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

కేరళ రాష్ట్రంలో గత 25 సంవత్సరాలుగా లేడీస్ వేర్ డిస్ట్రిబ్యూషన్ రంగంలో విజయవంతంగా కొనసాగుతున్న బ్లాజం స్టోర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ తొలి రిటైల్ షోరూమ్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేటలో గురువారం ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో బ్లాజం స్టోర్‌ను ప్రారంభించారు. బ్లాజం స్టోర్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ కేరళలో 25 ఏళ్లుగా ఉమెన్స్ వేర్ రంగంలో రాణిస్తున్న తమ సంస్థ, ఆంధ్రప్రదేశ్‌లో తొలి రిటైల్ షోరూమ్‌ను నరసరావుపేటలో మల్లికార్జున ద్వారా ప్రారంభించినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన లేడీస్ వేర్ అందించడమే తమ లక్ష్యమని, ఈ షోరూమ్ ద్వారా వివిధ రకాల ఉమెన్స్ వేర్‌ను సరసమైన ధరలకు అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ఈ ప్రారంభోత్సవం స్థానికుల్లో ఆసక్తిని రేకెత్తించింది. బ్లాజం స్టోర్ ఆంధ్రప్రదేశ్‌లో తమ విస్తరణ ప్రయాణానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నట్లు కంపెనీ నిర్వాహకులు తెలిపారు.

## ముప్పాళ్ళ మండలంలో పలు
# ఎరువులు పురుగుమందుల దుకాణాలు తనిఖీలు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ అంతర జిల్లా కమిటీల అధికారులు వ్యవసాయ సహాయకులు పి జి బుజ్జి బాబు, విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మహమ్మద్ ఉమర్ సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీ బి సుబ్బారెడ్డి ముప్పాళ్ల మండల వ్యవసాయ అధికారి శ్రీ యస్ శ్రీధర్ రెడ్డి, ముప్పాళ్ల మండలం పరిధిలోని పలు విత్తనాలు, ఎరువులు పురుగు మందుల దుకాణాలు లో తనిఖీలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాలలో స్టాక్ బుక్స్, బిల్లులు, ఇన్వాయిస్ మరియు భౌతిక నిల్వలు పరిశీలించటం జరిగినది. ఇందులో భాగంగా పురుగు మందుల స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేయకుండా షాప్ నందు ఉంచి అమ్మకాలు జరుపుతూ ఉన్నటువంటి పురుగు మందులు స్టాక్స్ మొత్తం రూ. 35,400/బి విలువ కలిగిన 41.6 లీటర్ల పురుగు మందులు అమ్మకాలు నిలుపదల చేస్తూ ఆదేశాలు ఇవ్వటం జరిగినది. అదే విధంగా పురుగు మందులు విత్తనాలు కు సంబంధించిన ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ పరిశీలించటం జరిగినది. అదే విధంగా స్టాక్ వివరాలను ప్రతి రోజు స్టాక్ బోర్డు నందు ప్రదర్శించాలని, మరియు ప్రభుత్వ అనుమతి ఉన్న పురుగు మందులు మరియు విత్తనాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటపుడు అధీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని మరియు పాకెట్ మీద ఉన్న లాట్ నెంబర్ మరియు కొనుగోలు రసీదు మీద లాట్ నెంబర్ కూడా ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.

# మోసం వంచనకు మారుపేరు చంద్రబాబు

▸ చిలకలూరిపేటలో వైసీపీ బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మోసం, వంచనకు మారు పేరు చంద్రబాబునాయుడు అని వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ, రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రి విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ముందుగా వేదికపై ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకుడు పూనూరు గౌతంరెడ్డి, పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనను, నేటి చంద్రబాబు పాలనను బేరీజు వేసి చూసుకొనేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు దేవినేని శంకరరావు, మంగు ఏడుకొండలు, వడ్డేపల్లి నరసింహారావు, జిల్లా నాయకులు కంజుల వీరారెడ్డి, వలేటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీకాంత్, సింగారెడ్డి కోటిరెడ్డి, మద్దూరి భాస్కరరెడ్డి, గుత్తా యాములయ్య, తాళ్ల అంజిరెడ్డి, కొప్పురావూరి పటేల్, మద్దూరి కోటిరెడ్డి, ఉడుతా వెంకటేశ్వరరావు, కొచ్చెర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీలో
# సీఎం ఏర్పాట్లను పశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

- ఎస్పీ సతీష్ కుమార్ జెసి. భార్గవ తేజ తదితరులు
- నేడు ఎస్ఆర్ఎంలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- హాజరుకానున్న సీఎం చంద్రబాబునాయుడు
- కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని
- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ –2025 కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సదస్సును ప్రారంభించనున్నారు. విశిష్ట అతిథులుగా కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాటు నీతి అయోగ్ మెంబర్ డాక్టర్ వీకే సారస్వత్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానందు ప్రత్యేక ఆహ్వానితులుగా సదస్సుకు విచ్చేయనున్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్ తో పాటు జేసీ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, వివిధ శాఖల జిల్లా అధికారులు యూనివర్సిటీకి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై కలెక్టర్ నాగలక్ష్మి వర్సిటీ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర సతీష్‌కుమార్‌తో సదస్సు నిర్వహణకు అవసరమైన ముఖ్యాంశాలను చర్చించారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కేంద్ర మంత్రులతో కలిసి యూనివర్సిటీకి చేరుకునే సీఎం చంద్రబాబునాయుడు తొలుత గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ను ప్రారంభించిన తరువాత వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్స్ అండ్ బీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ హైడ్రొజన్ ఉత్పత్తి, పెట్టుబడులు, వనరులు, ప్రయోజనాలపై చర్చించనున్నారు. ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ డైరెక్టర్ కమలాకర్బాబు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన ప్రతిపాదనలను సమర్పించనున్నారు.

**హాజరవుతున్న ప్రముఖులు వీరే :**

గ్రీన్ హైడ్రోజన్ సదస్సుకు సీఎం చంద్రబాబునాయుడుతో పాటు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్మోహన్నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్లు హాజరవుతున్నారు. వీరితో పాటు ప్లీనరీ సెషన్లో పాల్గొనేందుకు హైడ్రోజన్ ఆసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్కే మల్హోత్రా,
సీఎస్ ఐఆర్ నేషనల్ కెమికల్ లాబొరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్
లేలే, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ తదితర ప్రముఖులు హాజరవుతున్నారు. వీరు మాత్రమే కాకుండా జర్మనీ, నెదర్లాండ్స్ దేశాల నుంచి పలువురు నిపుణులు కూడా హజరవుతున్నారు.

**ప్రతిష్టాత్మకంగా సదస్సు :**

రాష్ట్రంలో మొదటి సారి ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ తగిన ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం మొత్తం 8 కమిటీలను ఏర్పాటు చేసింది. యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సటర్ డాక్టర్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (గ్రూప్స్) ఆచార్య డి నారాయణరావుల నేతృత్వంలో ఈ కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి.

## శరవేగంగా
# వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు

– అధికారులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలిస్తున్నద మంత్రి నారా లోకేష్





**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చినకాకాని వద్ద నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించారు మంత్రి నారా లోకేష్ సుమారు రూ. 140కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోని అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఎంతో కృత నిశ్చయంతో ఉన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆయన ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఏది ఏమైనా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంగళగిరి నియోజకవర్గ పేదలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే బాధలు త్వరలోనే తీరనున్నాయి.

## ముగిసిన జడ్పిటిసి ఎంపీపీల శిక్షణ కార్యక్రమం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మూడు రోజులపాటు జడ్పీటీసీలు ఎంపీపీ లకు శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధుల పాత్ర ,విధులు, బాధ్యతలు, గ్రామసభ, విధానాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం, నాయకత్వం ప్రభావం, కార్యాచరణ ప్రణాళిక అనే అంశాలపై శిక్షకులు ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. గురువారం చివరి రోజు ప్రజాప్రతినిధులు అందరితో కలిసి జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, జడ్పీ సీఈవో జ్యోతిబసు గ్రూప్ ఫోటో దిగారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## మంత్రి లోకేష్ ని కలిసిన గుంటూరు జిల్లా బిజెపి నాయకులు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో మంగళగిరి శాసనసభ్యులు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని గురువారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి వారితో అనేక విషయాలు చర్చించారు. మంత్రి నారా లోకేష్ అన్ని విషయాల పట్ల సానుకూలంగా స్పందించారని బీజేపీ నాయకులు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ను కలిసిన వారిలో గుంటూరు జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరి మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, తెనాలి నియోజకవర్గ కన్వీనర్ వాసుదేవ నాయుడు, తెనాలి రూరల్ మండల అధ్యక్షులు నందకిషోర్, సీనియర్ నాయకులు బజరంగదళ్ రామకృష్ణ, మంగళగిరి రూరల్ మాజీ మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, యువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జీవి రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు శ్యాం కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మనబోయిన రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్న వారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండ లాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# బాల్య వివాహాలతో అనర్థాలు

**ఐసిడిఎస్ పిడి ఉమాదేవి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

బాల్య వివాహాలతో అన్ని అనర్థాలే జరుగుతాయని బాలికలకు అనారోగ్య సమస్యలు వస్తాయని జీవితం చీకటిమయం అవుతుందని ఐసిడిఎస్ పీడీ ఉమాదేవి అన్నారు. పల్నాడు జిల్లా చైల్డ్ పరిరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం నరసరావుపేటలో బాలల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాలలో ప్రత్యేక కమిటీలు బాలల హక్కులు, బాల్య వివాహాల నియంత్రణపై పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో డిసిపిఓ సౌరీరాజు, ప్రశాంతి, కృష్ణారెడ్డి, శైలజ పాల్గొన్నారు.

# ప్రాతూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



మంగళగిరి, మేజర్ న్యూస్:

రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిడిపి ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈఏడాది కాలంలో ప్రజలకు అమలు చేసిన పథకాల గురించి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి వివరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం ప్రతి పథకం ద్వారా లబ్ధి చేకూర్చటం జరుగుతుందని అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు పాటిబండ్ల నరసింహారావు,సంకూరి బ్రిడ్జి రాజు. పాటిబండ్ల వంశీ, గురపు రమేష్. పాటిబండ్ల రాము, ఆలపాటి సాంబశివరావు, ప్రాతురు బాబురావు, ప్రాతురు విద్య సాగర్, ప్రాతురు జోషి, ప్రాతురు కోటేశ్వరరావు, సంకూరి దిబయ్య, ప్రాతురు శ్యామ్, చొక్కా మధు, చొక్కా మధు, చొక్కా సునీల్, బండ్ల శేఖర్, బండ్ల రాజీవ్, కలిపాక శివకుమార్,బొక్క కోటి,ప్రాతురు సురేష్, కలిపాక నాని, సతీష్, నరేంద్ర, ఆనంద్, దిలీప్, మరియమ్మ, రూతమ్మ, ఆదమ్మా, జోసెరాణి, సునీత, మల్లేశ్వరి, చిన్నమ్మాయి, దేవకుర్ణమ్మ, మారెమ్మ,టీడీపీ కార్యకర్తలు మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి

**ఎస్టీయూ నాయకుల డిమాండ్**

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :**

బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎస్టీయూ సమావేశం గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సర్దుబాటు జరిగి నెల కావస్తున్నా జీతాల సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. దీంతో జూన్ జీతాలు ఇంకా జమ కాలేదన్నారు. బదిలీలకు సంబంధించి ఆర్థిక శాఖ అనుమతితో పొజిషన్ ఐడీ క్రియేట్ చేయడంతో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. డీఎస్సీ – 2003 కు చెందిన వారు ఓపీఎస్ సాధనకు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రాల్లో ఓపీఎస్ సాధన కోసం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి



ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని కోరారు. సమావేశంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్లన అజయ్ ప్రకాష్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, పట్టణ నాయకులు చిలకా వీరయ్య, అట్లూరి శ్రీనివాసరావు, సోమల నాయక్, మురికిపూడి చిన్న వెంకటస్వామి కుంభ ఏడుకొండలు ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎస్టీయూ నాయకులు. పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా మండలి చైర్మన్, మధుమూర్తి కి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు

**– డిగ్రీ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేయాలి**
**– విద్యార్థి సంఘాలు ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతి**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ పి డి ఎస్ యు, ఎఐఎస్ఎ, పిడిఎస్ఓ, పీడీఎస్ యూ సంఘాల రాష్ట్ర కమిటీలు ఆధ్వర్యంలో ధర్నా పిలుపునివ్వడంతో ప్రభుత్వం దిగొచ్చి అర్ధరాత్రి డిగ్రీ అడ్మిషన్ల జీఓను విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన ప్రవేశాలకు షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని విద్యార్థి సంఘాలు ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తి కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు పూర్తయ్యి మూడు నెలలు గడుస్తున్న డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ మొదలు కాలేదన అన్నారు. 17వ తేదిన నిరసన ధర్నా చేపట్టిన విద్యార్థి సంఘాలకు ప్రభుత్వం దిగొచ్చి 16వ తేది రాత్రి జీఓ విడుదల చేసిందని అన్నారు. జీఓ విడుదల చేయడంతో ప్రవేశాల షెడ్యూల్ కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే డిగ్రీ చేరాలనుకునే విద్యార్థులకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలో చేరటం ఆలస్యం కావడం వలన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. కనుక వెంటనే డిగ్రీ ప్రవేశాల



షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ప్రవేశాలను పూర్తిగా ఆఫ్లైన్ ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మెన్ మధుమూర్తి మాట్లాడుతూ షెడ్యూల్ వీలైనంత త్వరగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్, పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ, పీడీఎస్ఓ రాష్ట్ర నాయకురాలు భాను, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ భూషణం పాల్గొన్నారు.

# కాకాని శివయ్య సన్నిధిలో శాస్త్రోత్తముగా పవిత్రోత్సవములు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** గురువారము పవిత్రోత్సవముల కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చక పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు, ఉపప్రధాన అర్చకులు, అర్చకస్వాములు, వేదపండితులు, దాతలు తెనాలి వాస్తవ్యులు నేలవెల్లి కోటేశ్వరి, కర్నే శివ సందీప్ ధఎపఎనాగ శిరీషరెడ్డినవీన్‌కుమార్ ధఎపఎ విజయలక్ష్మీ, నేలివెల్లి నాగప్రత్యూష, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. పవిత్రోత్సవములలో భాగముగా రెండవ రోజు గురువారము నాడు ఉదయం చతుర్వేద పారాయణలు, గణపతి హెూమం, లక్ష్మి హెూమం, అస్త్ర హెూమం, నవగ్రహ హెూమం, గోపూజ, మంత్రపుష్పం, హారతి, విభూది, కుంకుమ, ప్రసాద వితరణలు జరుపబడినవి. సాయంత్రం గణపతిపూజ, ప్రధాన కుంభ అలంకారం, ప్రధమ కాలయాగశాల పూజ, వేదికార్చనం, మండలార్చనం, శివాగ్ని హెూమం, పవిత్ర ప్రతిష్ట పూజ, జపం, హెూమం, గంధ పవిత్ర సమర్పణ, విశేష ద్రవ్య హెూమం, పూర్ణాహుతి, ఉపచారం, మంత్రపుష్పం, హారతి, విభూతి, కుంకుమ ప్రసాద వితరణలు జరుపబడినవి.

3వ రోజు శుక్రవారము పవిత్రోత్సవముల కార్యక్రమములో విశేష సంధి, ద్వితీయ కాలయాగశాల పూజ, అవభృదయాగం, చతుర్వేదపారాయణలు, మహాపూర్ణాహుతి, యాత్రాదానం, కళశాభిషేకం, అలంకారం, పరివార దేవతా పవిత్ర సమర్పణ శ్రీ గంగా భ్రమరాంభ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారికి విశేష వ్రత చరితపూజ, పవిత్ర సమర్పణ, స్వామి వారి మూల మంత్ర తత్వార్చన, మంత్రపుష్పం, హారతి, విభూతి, కుంకుమ ప్రసాద వితరణలు జరుపబడును. ఉదయం అన్నదానము, సాయంత్రం విశేష పూల అలంకరణతో శ్రీ స్వామి వారి గ్రామోత్సవము జరుపబడునని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.



# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి

**– ప్రజలను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం**
**– మంగళగిరి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో పేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసగిస్తుందని మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దొంతి రెడ్డి వేమారెడ్డి అన్నారు. తాడేపల్లి పట్టణంలోని 14వ వార్డ్ ముగ్గురోడ్డు లో గురువారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి సంవత్సరం కాలం గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు అధికారం కోసం దొంగ హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీలు అడిగే వారి మీద కక్షపూరిత రాజకీయాలు చేసి కేసులు పెడుతున్నారన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం కోసం వార్డు కమిటీలు వేసి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షులు వేణుగోపాలసోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు డేవిడ్ రాజు,మేకా వెంకటరామిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జిలగా పెద్దగాలయ్య,వేల్పుల ఎలీషా ,ప్రధాన కార్యదర్శులు చిన్న పోతుల దుర్గారావు, చిట్టిమళ్ల స్నేహ సంధ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ ఎలీషా, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయ తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి
# సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబం

**– ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురి కిరాతక హత్య – కుటుంబానికి అండగా ఉంటానని హామీ**
**– కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి నారా లోకేష్**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన మృతుల కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్:**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నా మొదటి సంతకం 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మీదే

- **రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం**
- **ఆధునిక పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలి**
- **వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయరంగం నిర్వీర్యం**
- **ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం నడికుడిలో గురువారం జరిగిన కిసాన్ మేళా మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో వినియోగించే ఆధునిక పరికరాలతో పాటు ఆధునాతన డ్రోన్లు, సాగు యంత్రాలు, పనిముట్లను మంత్రి పరిశీలించారు. వాటి పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి చర్యలు చేపట్టామన్నారు. ఇంధన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజే 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తూ తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం మరో 25 వేల వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు రూ.2.40 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత కరెంట్ ను అందిస్తున్నామన్నారు. కిసాన్ మేళా వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే రైతులు ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు వెనకడుగు వేసినా :**

అత్యధిక దిగుబడితో నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో పొగాకు కొనుగోళ్లను ప్రభుత్వమే చేస్తోందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. పొగాకు రైతుల ఇబ్బందులు సీఎం దృష్టికి తీసుకెళ్లగానే కొనుగోళ్లకు రూ.270 కోట్లు కేటాయించారని స్పష్టం చేశారు. పొగాకుతో పాటు కోకో, మామిడి పంటల రైతులకు అదనపు మద్దతు ధరతో ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే పంటలను పండించే పద్ధతులు అనుసరించాలని రైతులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, పనిముట్లు కొనుగోళ్లకు సంబంధించి అందుబాటులో ఉండే సబ్సిడీ రుణాలను రైతులు వినియోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

**రైతులకు జరిగే మంచిని ఓర్వలేక జగన్ దుష్ప్రచారం :**

రైతులకు సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి... కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. మామిడి కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదురైతే కేజీకి రూ.4 మద్దతు ధరను కూటమి ప్రకటించిందన్నారు. మామిడి పంట కొనుగోళ్లు 90 శాతం పూర్తైన తరువాత రోడ్లపైకి వచ్చి జగన్ డ్రామాలాడారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నమ్మి ఐదేళ్లు అధికారం ఇస్తే.. వ్యవస్థల్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల విష ప్రచారాన్ని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం జరుగుతుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ అరుణ్ కుమార్, అధికారులు, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తా

- **జిల్లా ఇంచార్జ్ జ్యోతి దినేష్**



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**

గ్రామాల్లోని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తానని అంబేద్కర్ యువజన సంఘం గుంటూరు జిల్లా ఇన్చార్జిగా నూతన బాధ్యతలు చేపట్టిన జ్యోతి దినేష్ అన్నారు. గురువారం నగరంలోని ఒక హోటల్లోని విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి మాట్లాడుతూ జ్యోతి దినేష్‌ను జిల్లా ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గుంటూరు జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యత అప్పజెప్పినందుకు కష్టపడి సంఘ నియమాలకు కట్టుబడి, నిరంతరం గ్రామాల్లోని సమస్యలపై ముష్టి సాధించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే సంఘం అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తానని తెలిపారు.





# కిసాన్ మేళా కాదు.. రాజకీయ ప్రచార మేళా..!

**– వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** దాచేపల్లిలో నిర్వహించిన కిసాన్ మేళా రైతుల కోసం కాదని కేవలం రాజకీయ ప్రచార మేళా..! అని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంగా రైతుల గురించి పట్టించుకోని ప్రభుత్వానికి కిసాన్ మేళా నిర్వహించే హక్కు లేదన్నారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. అందులో భాగంగా గత ఏడాది మద్దతు ధరకు మిర్చి కొనుగోలు చేస్తామని చెప్పి ఎందుకు కొనుగోలు చేయలేదని అడిగారు. ఈ ఏడాది మిర్చి సాగు గణనీయంగా తగ్గడం దేనికి కారణమో జవాబు చెప్పాలని పేర్కొన్నారు. గామాలపాడు పొగాకు కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఎందుకు ఆందోళన చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అధికారం చేపట్టి ఏడాది దాటినా రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎందుకు అన్నదాత సుఖీభవ అమలు చేయలేకపోయారో చెప్పాలని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల నుండి రైతులను ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలని అన్నారు.

# ఊపిరి పీల్చుకున్న రైతులు..!

**– కరుణించిన వరుణదేవుడు..!**
**– రైతులలో నూతన ఉత్సాహం..!!**



**దుర్గి మేజర్ న్యూస్ :**

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు గత కొద్ది కాలంగా వర్షాలు లేక రైతులు అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరి రైతులు బోర్లు ఆగిపోయిన పరిస్థితి కూడా నెలకొంది. ఈ కఠిన పరిస్థితుల్లో రైతులు వరుణ దేవుని కోసం వేచి చూస్తున్న తరుణంలో గురువారం ఉదయం ఓ మోస్తరు వర్షంతో ప్రారంభమై సాయంత్రానికి భారీ వర్షంగా మారి రైతులను నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెంటచింతల్లో గ్రామ సభా కార్యక్రమం



**రెంటచింతల మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం రెంటచింతల గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పి ఫోర్ సర్వే మరియు గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# లాడ్జ్, హెూటల్ నిర్వాహకులు నిబంధనలు అనుసరించాలి : సీఐ రమేష్ బాబు



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్, హెూటల్ నిర్వాహకులు నిబంధనల మేరకు వ్యవహరించాలని త్రీ టౌన్ సీఐ రమేష్ బాబు సూచించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో లాడ్జ్, హెూటల్ నిర్వాహకులతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన గుర్తింపు కార్డు లేనిదే రూమ్స్ ఇవ్వరాదని సూచించారు. 18 ఏళ్ల లోపు మైనర్లకు పోలీసుల అనుమతి లేనిదే రూములు ఇవ్వరాదని హెచ్చరించారు. లాడ్జ్, హెూటల్స్‌లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా డైలీ రిజిస్టర్ లో రూమ్ తీసుకున్న వారి వివరాలు నమోదు చేయాలని కోరారు. లాడ్జ్, హెూటల్స్ లలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మంగళగిరి ఎయిమ్స్‌లో అత్యాధునిక యూనిట్స్ ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో అత్యాధునిక ఎన్ఐసీయూ, పీఐసీయూ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఐపీడీ బ్లాక్‌లోని 3వ అంతస్తులో కొత్తగా స్థాపించిన పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ) కాంప్లెక్స్ ని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ప్రారంభించారు. డీన్ అకాడెమిక్స్, మెడికల్ సూపరింటెండెంట్, జాయింట్ మెడికల్ సూపరింటెండెంట్, ఫ్యాకల్టీ సభ్యులు, నర్సింగ్ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పీడియాట్రిక్స్ బృందానికి ప్రొఫెసర్ అహంతెం శుభాకాంక్షలు తెలిపారు. ఈ అత్యాధునిక పీఐసీయూ, ఎన్ఐసీయూ కాంప్లెక్స్, అధునాతన లైఫ్-సపోర్ట్ సిస్టమ్‌లు, ఆధునిక పర్యవేక్షణ సాంకేతికతలతో అమర్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు, పిల్లలకు సమగ్రమైన, 24 గంటల ఇంటెన్సివ్ కేర్‌ను అందిస్తుంది. పిల్లల ఆరోగ్యానికి సంబంధించి అధిక-నాణ్యత, ప్రత్యేక సంరక్షణను అందించడంలో దాని నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.



## చట్టసభలలో ఓబీసీల రిజర్వేషన్లకు సిఫారసు చేయండి: కేసన శంకరరావు డిమాండ్



**గుంటూరు, మేజర్ న్యూస్** జాతీయస్థాయిలో జరుగు జనగణనతో పాటే సమగ్ర కులగణన జరుపుటకు సంబంధించిన విధి విధానాలతో పాటు,చట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల కై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలియజేశారు. గురువారం ఆయన పలువురు బీసీ నాయకులతో కలిసి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనాదిగా సామాజిక అన్యాయానికి-ఆర్థిక దోపిడీకి గురైన ఓబీసీల సాధికారితకు పలు డిమాండ్ల అమలుకై కేంద్రానికి సిఫారసు చేయాల్సిందిగా అందులో కోరారు. బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలని కోరారు. ప్రపంచీకరణ- ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేటు రంగమే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న క్రమంలో, ఓబీసీలకు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు జరపాలని కోరారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఓబిసి సబ్ ప్లాన్ రూపొందించి,ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు కోరారు.ఇంకా వారు క్రిమిలేయర్ ఎత్తేయాలని,ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కేటాయించాలని,ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని,మండల సిఫారసులన్నింటినీ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించి,అమలు జరిపేలా ఒప్పించుటకు తమ పరపతిని వినియోగించాలని శంకరరావు కమిషన్ చైర్మన్ గంగా రామ్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమార క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, విష్ణు, పలువురు బీసీ నాయకులు పాల్గొని చైర్మన్ హంసరాజ్ గంగారామ్ ను ఘనంగా సత్కరించారు.

# ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ సూచన



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మాయ మాటలు చెప్పి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసగిస్తున్న నిందితుడిని మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 2000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు గురువారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ వెంకట్ వివరాలు వెల్లడించారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం దళితవాడకు చెందిన అంబటి వేళాంగిణి రాజు అనే యువకుడు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని మాయ మాటలు చెప్పి వారి వద్ద నుంచి గత కొంతకాలంగా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళగిరి పట్టణానికి చెందిన మిరియాల శ్రీనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళగిరి గ్రామీణ పోలీసులు వేళాంగిణి రాజుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నిందితుడు అంబటి వేళాంగిణి రాజు అతని భార్య అంబటి అనూష, వారి మేనల్లుడు అభి నిరుద్యోగులకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 12 లక్షలు నగదు తీసుకొని ఆ తరువాత నకిలీ నియామక పత్రాలు అందజేశారు. ఫిర్యాదుదారుడైన మిరియాల త్రినాథ్ గతంలో డెలివరీ బాయ్ గా పనిచేసే సమయంలో ఎయిమ్స్ హాస్పిటల్ లో పనిచేసే అనూష తన భర్త వేళాంగిణి రాజు ఎయిమ్స్ ఆసుపత్రి లో హెచ్ఆర్ మేనేజర్ గా పని చేస్తున్నాడని చెప్పి రూ. రెండు లక్షల చెల్లిస్తే డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో త్రినాథ్ మిత్రులు మంగళగిరి యర్రబాలెం వద్ద డాన్ బాస్కో స్కూల్ సమీపంలో ఉన్న రిలయన్స్ గోడౌన్ వద్ద ముగ్గురు నిందితులకు విడివిడిగా రూ. రెండు లక్షల చొప్పున చెల్లించారని, మొత్తం రూ. 12 లక్షల రూపాయల నగదు తీసుకొని వారికి నకిలీ నియామకా పత్రాలు ఇచ్చారని ఎస్ఐ తెలిపారు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు నిందితుడు వేళాంగిణి రాజును తాము చెల్లించిన డబ్బులు అడగగా మోసపూరితపు మాటలతో మోసం చేస్తూ వచ్చాడని తెలిపారు. ఫిర్యాదు దారుడైన శ్రీనాథ్ వద్ద నుంచి అంబటి వేళాంగిణి రాజు బలవంతంగా షర్టు జేబులో నుండి రూ.2వే రూపాయల నగదు లాక్కున్నాడని, బాధితుడు త్రినాథ్ తల్లి వేళాంగిణి రాజు వద్దకు వెళ్లి ఎందుకు లాక్కున్నావని అడుగగా అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. నిందితుడు అంబటి వేళాంగిణి రాజు నుంచి రెండువేల నగదు స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసుకు సంబంధించి అంబటి అనూష, అభి పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా వ్యక్తులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెబితే అమాయకంగా మోసపోకూడదని నిరుద్యోగులకు ఎస్ఐ వెంకట్ విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు పశ్చిమలో సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మనవ



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 28వ డివిజన్లో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గల్లా మాధవి , ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గురువారం పాల్గొన్నారు.. కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. వెళ్లిన ప్రతి ఇంట్లో, ప్రతి నోటా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మన్నవ చెప్పారు.

## నేడు సీఎం ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీకి రాక

మొదటిపేజి తరువాయి

అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ ను పరిశీలించారు. యూనివర్శిటీ అధికారులను సమన్వయం చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎం యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.డి.నారాయణ రావు , ప్రొ.వైస్ ఛాన్సలర్ ప్రొ.సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డా. ప్రేమ్ కుమార్, డైరెక్టర్ సి ఎల్ ఎం అనూప్ సింగ్ సూర్య , ప్రోగ్రాం కన్వీనర్ డా.ఎం.పార్థసారథి , మేనేజర్ కమ్యూనికేషన్ ( పీ ఆర్ ఓ ) జి. వేణుగోపాల్ , అడిషనల్ ఎస్పీ (ఇంటిలిజెన్స్ ) ఖాదర్ భాష , మంగళగిరి తహసిల్దార్ కే. దినేష్ రాఘవ, డి ఎస్ ఓ చంద్ర ముని , డి యం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇ.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777


## గుంటూరు నగరపాలక సంస్థకు సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ అవార్డు రావడం గర్వకారణం

### మేయర్, కమిషనర్ హర్షం

### నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులకు అభినందనలు



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్** స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన "సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024%-%25" పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థకు ప్రతిష్టాత్మక అవార్డు లభించడం ఆనందంగా ఉందని, జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటడంలో కృషి చేసిన నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు, అధికారులు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం న్యూ డిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ, స్వచ్చాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె.పట్టాభిరాం, నగర మేయర్ కోవెలమూడి రవీంద్రలు అవార్డ్ ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం దేశంలోని నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 ఏళ్లు నిండిన సందర్భంగా దేశంలో గతంలో ర్యాంక్ లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించిందని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నగరపాలక సంస్థ నిల్వడం గర్వకారణం అని అన్నారు. అలాగే 5 స్టార్ రేటింగ్ తో ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సాధించామని పేర్కొన్నారు. అవార్డ్ దక్కిన స్ఫూర్తితో రానున్న కాలంలో గుంటూరులో తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా పటిష్టంగా సేకరణ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యంపై బహుళ అవగాహన కార్యక్రమాలు, స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా భవిష్యత్తులో గుంటూరు నగరాన్ని దేశంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.